# గిరిజన గురుకులాల్లో 1,515 కొత్త పోస్టులు

- ఔట్ సోర్సింగ్ కింద 256 పోస్టులు
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యా విధానం అమలులో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించిన 50 గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పనిచేసేందుకు 1,515 బోధన, బోధనేతర పోస్టులను మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియామక పోస్టులు 1515తోపాటు ఔట్ సోర్సింగ్ కింద 256 పోస్టులను నిర్ణయించడంతో పోస్టుల సంఖ్య 1,771కి చేరింది.

గురుకుల విద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులు 1500గా నిర్ణయించారు. ఈ మొత్తంలో 2016-17 ఆర్థిక సంవత్సరంలో 600 పోస్టులను, 2017-18లో 250, 2018-19లో 650 పోస్టు లు భర్తీ చేయనున్నారు. గిరిజన గురుకుల విద్యాలయాల సొసైటీ ప్రధాన కార్యాలయ సిబ్బంది మొత్తం పోస్టులు 15 ఈ ఆర్థిక సంవత్సరంలో చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

### భర్తీ చేయనున్న పోస్టులు ఇవే..!

| పోస్టు క్యాటగిరీ | పోస్టుల సంఖ్య |
|---|---|
| ప్రిన్సిపల్ | 50 |
| జూనియర్ లెక్చరర్ | 350 |
| పీజీటీలు (పోస్ట్‌గ్రాడ్యుయేట్ టీచర్) | 350 |
| టీజీటీలు (టీచర్ గ్రాడ్యుయేట్ టీచర్) | 450 |
| ఫిజికల్ డైరెక్టర్ | 50 |
| పీఈటీలు | 50 |
| లైబ్రేరియన్ | 50 |
| స్టాఫ్ నర్స్ | 50 |
| క్రాఫ్ట్/ఆర్ట్/మ్యూజిక్‌టీచర్ | 50 |
| సీనియర్ అసిస్టెంట్ | 50 |
| **మొత్తం పోస్టులు** | **1500** |

### సొసైటీ ప్రధాన కార్యాలయంలో..

| పోస్టు క్యాటగిరీ | పోస్టుల సంఖ్య |
|---|---|
| అదనపు కార్యదర్శి | 1 |
| సంయుక్త కార్యదర్శి | 1 |
| ఉప కార్యదర్శి | 2 |
| ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ | 1 |
| అసిస్టెంట్ సెక్రటరీ | 2 |
| కంటెంట్ మేనేజర్ | 1 |
| సూపరింటెండెంట్ | 3 |
| సీనియర్ అసిస్టెంట్ | 4 |
| **మొత్తం పోస్టులు** | **15** |

### ఔట్ సోర్సింగ్ పద్ధతిలో..

| పోస్టు క్యాటగిరీ | పోస్టుల సంఖ్య |
|---|---|
| ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్ | 50 |
| జూనియర్ అసిస్టెంట్/డాటా ఎంట్రీ ఆపరేటర్ | 50 |
| లాబ్ అటెండర్ | 100 |
| ఆఫీస్ సబార్డినేట్ | 50 |
| ప్రధాన కార్యాలయం కొరకు | |
| జూనియర్ అసిస్టెంట్/డాటా ఎంట్రీ ఆపరేటర్ | 4 |
| ఆఫీస్ సబార్డినేట్ | 2 |
| **మొత్తం పోస్టులు** | **256** |